జేఎన్‌టీయూహెచ్‌లో మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్

వర్క్ షాప్‌లో పాల్గొన్న రిజిస్ట్రార్ ప్రొ. వెంకటేశ్వరరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, మే 26 (ఆంధ్రప్రభ) : 'సామాజిక భాగస్వామ్యం - ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్'లో భాగంగా జేఎన్‌టీయూహెచ్‌లో మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, కమిషనర్ ఎ.శ్రీదేవసేన మార్గదర్శకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల మధ్య విద్యా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు ఇంటర్న్‌లుగా మార్గదర్శకత్వం వహించడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 159 డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిక్ కళాశాలల సహకారంతో ఈ కార్యక్రమం సుమారు 9 వేల ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టి, తద్వారా విద్యార్థుల్లో ఏఐపై అవగాహన, డిజిటల్ అక్షరాస్యత, కోడింగ్‌నైపుణ్యాలపెంపునుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్రవ్యాప్తంగా మాస్టర్ ట్రైనర్లు, అధ్యాపకులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో శిక్షణకు హాజరైన మాస్టర్ ట్రైనీలు, వర్సిటీ ఉన్నతాధికారులు

పాఠశాల స్థాయి నుంచే డిజిటల్ టెక్నాలజీపై అవగాహన అవసరం

హైదరాబాద్ సిటీ, మే26 (ఆంధ్రజ్యోతి) : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటాసైన్స్ వంటి డిజిటల్ టెక్నాలజీస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జేఎన్‌టీయూ అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ అన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 'ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ ఫర్ తెలంగాణ స్కూల్స్' కార్యక్రమం అమలు నిమిత్తం.. మాస్టర్ ట్రైనీలకు జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలకు చెందిన 120మంది నిపుణులను మాస్టర్ ట్రైనీలుగా ఎంపిక చేయగా, పాఠశాలలకు వెళ్లి శిక్షణ ఇచ్చే ఇంజనీరింగ్ విద్యార్థులకు వారు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ సుప్రీతి, ఓయూ ప్రొఫెసర్లు బి.మంగు, సుధ, ప్రోగ్రామ్‌కు సంబంధించి రాష్ట్ర నోడల్ అధికారి సరిత తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లెర్నింగ్‌పై వర్క్‌షాప్

బాలానగర్: విద్యార్థులను భవిష్యత్ అవకాశాలకు సిద్ధం చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్, సాంకేతికత ఆధారిత విద్య ప్రాధాన్యం ఎంతో ఉంటుందని జేఎన్‌టీయుహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం జేఎన్‌టీయుహెచ్‌లో ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్‌పై మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు, ఇంటర్నల్ మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు. వర్క్‌షాప్‌లో 159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిల్ కాలేజీల ప్రతి

వర్క్‌షాప్‌లో పాల్గొన్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

నిదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ప్రొఫెసర్ డా. వి.కామాక్షి ప్రసాద్, ఉస్మానియా విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు మంగు, సుధ, నోడల్ అధికారి సుస్మిత, ప్రొఫెసర్లు, సుప్రీతి, శ్రీదేవి, కవిత పాల్గొన్నారు.

ఎంవోయూ కోర్సుల్లో ప్రవేశాలకు హెల్ప్‌డెస్క్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ, జర్మనీ ఎంవోయూ కోర్సుల్లో ప్రవేశాలకు వర్సిటీలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. 2026 ఏడాదికి ఇంటిగ్రేటెడ్ బ్యాచ్‌లర్స్, మాస్టర్ డిగ్రీ కోర్సుల్లో చేరాలనుకునేవారు హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించొచ్చని అధికారులు వివరించారు. మంగళ, బుధ, శుక్ర, శనివారాల్లో హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంటుందన్నారు. వివరాలకు 9044115999 నంబరులో సంప్రదించొచ్చన్నారు.

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా చర్యలు

కార్యశాలలో రిజిస్ట్రార్ కేవీఆర్, నోడల్ అధికారులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి దిశగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన జేఎన్‌టీయూ గోల్డెన్ జూబ్లీ హాల్‌లో కృత్రిమ మేధ, డిజిటల్ అక్షరాస్యతపై నిర్వహించిన కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిక్ కళాశాలల్లో అధ్యాపకులు, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఈ దిశగా తీర్చిదిద్దాలన్నారు. కృత్రిమ మేధ, డిజిటల్ అక్షరాస్యత, కోడింగ్, కంప్యుటేషన్ థింకింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ నోడల్ అధికారి డాక్టర్ వి.కామాక్షిప్రసాద్, రాష్ట్ర నోడల్ అధికారులు డాక్టర్ డి.సరిత, పి.వి. సుస్మిత, ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్లు బి.మంగు, పి.వి.సుధ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఏఐ విద్యకు ఊతం

- జేఎన్‌టీయూహెచ్‌లో
- మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ లో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "సామాజిక భాగస్వామ్యం - ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్‌పై టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్" లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లెర్నింగ్‌పై మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు, కోడింగ్ సామర్థ్యాలు, కంప్యూటేషనల్ థింకింగ్‌ను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రానా చొరవతో, కళాశాలలు, సాంకేతిక విద్యా కమిషనరేట్ కమిషనర్ శ్రీదేవసేన మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం అమలవుతోంది. ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలను ఒకే విద్యా నేరజాలికి తీసుకువచ్చి విద్యార్థులకు భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం దీని ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిగ్రీ, పాలిటెక్నిక్ 5వ సెమిస్టర్ విద్యార్థులు "అన్న-అక్క మార్గదర్శక సమూహా" కింద శిక్షణ అందించనున్నారు. రాష్ట్రంలోని 159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిక్ కళాశాలలు పాల్గొంటుండగా, ఈ కార్యక్రమం సుమారు 9 వేల ప్రభుత్వ పాఠశాలలకు చేరుకోనుందని అంచనా వేస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు విద్యార్థులను సిద్ధం చేయడంలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కీలకమని అన్నారు. సాంకేతిక విద్య ఆధారిత అభ్యాసంలో విద్యాసంస్థలు చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూహెచ్ నోడల్ అధికారి కామాక్షి ప్రసాద్ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమ అమలు విధానం, శిక్షణా వ్యూహాన్ని వివరించగా, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు బి. మంగు, పి.వి. సుధ అధ్యాపకుల భాగస్వామ్య ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ డి. సరిత, పాలిటెక్నిక్ నోడల్ అధికారి ఎస్.పి.వి. సుస్మిత సమాజ భాగస్వామ్యంతో విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసే రీతిగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ చొరవ రాష్ట్ర విద్యా రంగంలో మార్పుకు దోహదపడుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, మాస్టర్ ట్రైనర్లు, సాంకేతిక నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో ఏఐ అవగాహన, డిజిటల్ అక్షరాస్యత, నవకల్పన, అనుభవ పూర్వక అభ్యాసాన్ని బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమ కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు తెలిపారు.

నవభూమి

ప్రభుత్వ బడుల్లో 'ఏఐ' అక్షరాస్యత..

ఉజ్వల భవిష్యత్తుకు బాటలు

- జేఎన్‌టీయూహెచ్‌లో మాస్టర్ ట్రైనర్లకు వర్క్‌షాప్
- 'అన్న-అక్క' సమూహాలతో సర్కారు బడి విద్యార్థులకు ఏఐపై మార్గదర్శకత్వం
- రాష్ట్రవ్యాప్తంగా 9 వేల పాఠశాలల్లో అమలుకు సన్నాహాలు
- సాంకేతిక విద్య ప్రాముఖ్యతను వివరించిన జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్

ఘనంగా జీఎంసీ పెద్ద, నవభూమి ప్రతినిధి, కూకట్‌పల్లి, మే 26: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కేంద్రపాలిత సామాజిక భాగస్వామ్యం - ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అండ్ డిజిటల్ లెర్నింగ్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఈ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రానా ఆధ్వర్యంలో, సాంకేతిక విద్యా కమిషనరేట్ అధికారి ఎ. శ్రీదేవసేన మార్గదర్శకత్వంలో ఈ వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు, కోడింగ్ సామర్థ్యాలు, కంప్యూటేషనల్ థింకింగ్‌ను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రానా చొరవతో, కళాశాలలు, సాంకేతిక విద్యా కమిషనరేట్ కమిషనర్ శ్రీదేవసేన మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం అమలవుతోంది. ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలను ఒకే విద్యా నేరజాలికి తీసుకువచ్చి విద్యార్థులకు భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం దీని ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిగ్రీ, పాలిటెక్నిక్ 5వ సెమిస్టర్ విద్యార్థులు "అన్న-అక్క మార్గదర్శక సమూహా" కింద శిక్షణ అందించనున్నారు. రాష్ట్రంలోని 159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిక్ కళాశాలలు పాల్గొంటుండగా, ఈ కార్యక్రమం సుమారు 9 వేల ప్రభుత్వ పాఠశాలలకు చేరుకోనుందని అంచనా వేస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు విద్యార్థులను సిద్ధం చేయడంలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కీలకమని అన్నారు. సాంకేతిక విద్య ఆధారిత అభ్యాసంలో విద్యాసంస్థలు చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూహెచ్ నోడల్ అధికారి కామాక్షి ప్రసాద్ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమ అమలు విధానం, శిక్షణా వ్యూహాన్ని వివరించగా, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు బి. మంగు, పి.వి. సుధ అధ్యాపకుల భాగస్వామ్య ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ డి. సరిత, పాలిటెక్నిక్ నోడల్ అధికారి ఎస్.పి.వి. సుస్మిత సమాజ భాగస్వామ్యంతో విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసే రీతిగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ చొరవ రాష్ట్ర విద్యా రంగంలో మార్పుకు దోహదపడుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, మాస్టర్ ట్రైనర్లు, సాంకేతిక నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో ఏఐ అవగాహన, డిజిటల్ అక్షరాస్యత, నవకల్పన, అనుభవ పూర్వక అభ్యాసాన్ని బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమ కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 5వ సెమిస్టర్ చదువుతున్న డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు మార్గదర్శకులుగా (అన్న, అక్కలుగా) వ్యవహరించి సాంకేతిక అంశాలను బోధిస్తారు. ఇందులో 159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిక్ కళాశాలలు పాలుపంచుకోనున్నాయి. మాస్టర్ ట్రైనర్ అధికారి వర్క్‌షాప్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర నోడల్ అధికారి డా.కె.వి.సి.హెచ్. సరితతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అధ్యాపకుల పాత్రను క్షుణ్ణంగా వివరించారు. హైదరాబాద్‌లోని జీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపుదినం సందర్భంగా ఏడు సాంకేతిక అంశాలపై ప్రొఫెసర్లు వి. అనూష్, ప్రసాద్, కె.వి. సుధీర్, పి.వి. సుధ, ఆర్. శ్రీనివాస్, పి.వి. సుధ, జి.వి. శ్రీనివాస్ పనితీరు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో అధ్యాపకులు పనిచేస్తున్న పాఠశాలలు, కళాశాలలు, అధ్యాపకుల అభ్యాసాన్ని ప్రొఫెసర్లు వి. అనూష్, ప్రసాద్, కె.వి. సుధీర్, పి.వి. సుధ, ఆర్. శ్రీనివాస్, పి.వి. సుధ సమీక్షించారు.

సాంకేతిక పద్ధతిలో బట్టల భద్రపరుపు ఉపయోగం

జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు దాదాపుతక్కువలో అతిగత ఈ వర్క్‌షాప్‌లలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను భవిష్యత్ ఉపాధి అవకాశాలకు సిద్ధపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమాన్యమైన అన్న అక్క మార్గదర్శక సమూహా (మెంటర్‌షిప్ మోడల్) ద్వారా అమలు చేయనున్నారు. దీని ప్రధాన...

www.navabharat.com

జర్మనీ కోర్సులకు విశేష స్పందన

- ఇంటిగ్రేటెడ్ కోర్సులపై ఆసక్తి చూపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు
- రద్దీ దృష్ట్యా వారంలో 4 రోజులకు సహాయ కేంద్రం సేవల విస్తరణ
- పూర్తి వివరాలకు ఫోన్ నంబర్లు వెల్లడించిన అధికారులు

కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి మే 26: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్), ఒప్పందికి నెలకొన విశ్వవిద్యాలయాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం కోర్సులకు విద్యార్థులు, తల్లిదండ్రులు నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో చేరేందుకు విద్యార్థులు అమితాసక్తి చూపుతున్నారు. అధిక విద్యార్థుల భాగస్వామ్యంతో జేఎన్‌టీయూహెచ్ అంపిస్సిస్, బాచిలర్స్ అండ్ మాస్టర్స్, పోస్టాడాక్ట్ గురించి తెలుసుకునేందుకు విద్యార్థులకు పెద్ద ఎత్తున అవకాశాన్నిస్తారు. వివరాలను భారీగా పెరుగుతుంటే టబుతో, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసేందుకు జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో విద్యార్థులకు జేఎన్‌టీయూహెచ్ అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, మాస్టర్ ట్రైనర్లు, సాంకేతిక నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో ఏఐ అవగాహన, డిజిటల్ అక్షరాస్యత, నవకల్పన, అనుభవ పూర్వక అభ్యాసాన్ని బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమ కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు తెలిపారు.

జవహర్ వారంలో నాలుగు రోజులు...

గతంలో ఈ సమావేశ కేంద్రం వారంలో కేవలం రెండు రోజులు (బుధవారం, శనివారం) మాత్రమే విద్యార్థులకు అందుబాటులో ఉండేది. అయితే, ప్రస్తుతం విద్యార్థుల, తల్లిదండ్రుల అందుబాటులో ఉంటుంది. అన్ని కోర్సులకు (ప్రవేశాలు, తరగతి పూర్తి వివరాల కోసం 9044115999, 9044117999 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని జేఎన్‌టీయూహెచ్ అధికారులు ఒక ప్రకటనలో సూచించారు.

విద్యార్థులకు అందుబాటులో ఉండేలా, రోజులోనూ పెరుగుతున్న వివరాలను రద్దీ దృష్ట్యా, జవహర్‌లాల్ క్యాంపస్‌లో ఉన్న ఈ హెల్ప్‌డెస్క్‌ను ఆదివారం వారంలో నాలుగు రోజులు పాటు పనిచేసేలా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయం ప్రకారం ఈ సమావేశ కేంద్రం ప్రతి వారం మంగళ, బుధ, శుక్ర, శనివారాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉంటుంది. ఆదివారం తప్ప మిగిలిన రోజుల్లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ కేంద్రం పనిచేస్తుంది. ఈ సమయాలు విద్యార్థులు, తల్లిదండ్రుల సౌకర్యార్థం నిర్ణయించారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం, సహాయం అందించనున్నారు.